# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## Telangana State Committee

M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది. 22.03.2021

## ఊరట కలిగించిన పీఆర్‌సీ ప్రకటన
## ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

దీర్గకాలం నుండి ఎదురుచూస్తున్న పీఆర్‌సీ ప్రకటించడం, టీఆర్‌ఎస్ ఎన్నికల ప్రకటనలో భాగంగా ఉద్యోగుల వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచడం ఉద్యోగులకు కొంత ఊరట కల్గించింది. అదే సందర్భంలో నిరుద్యోగ యువత దీర్ఘకాలం నుండి ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి గంపెడాశతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతమున్న ఖాళీలకు తోడు ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలను నింపి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి. టీఎస్‌పీఎస్‌సీకి చైర్మన్‌తో పాటు, మెజారిటీ సభ్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ స్థానాలను నేటికీ భర్తీ చేయలేదు. వీటితో ఉద్యోగ నియామకాలు ముడిపడి ఉన్నందున తక్షణమే టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్, మెంబర్లను నియమించడంతోపాటు, మొత్తం ఉద్యోగ ఖాళీలు ప్రకటించి టైంబౌండ్ ప్రోగ్రాం ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి